ప్రజాజ్యోతి దినపత్రికకు
ప్రతి అక్షరం ప్రజల కోసం

# విలేకరులు కావలెను

ప్రజాజ్యోతి దినపత్రికకు మండలాల వారీగా
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

**కరీంనగర్:** కరీంనగర్ క్రైం, కరీంనగర్ కార్పొరేషన్, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్, ఇల్లందకుంట, గన్నేరువరం,

**పెద్దపల్లి:** పెద్దపల్లి క్రైం, పెద్దపల్లి టౌన్, జూలపల్లి, ఎలిగేడు, యైటింక్లయిన్ కాలనీ, ఓదెల, మంథని రూరల్.

**జగిత్యాల:** రాయికల్, గొల్లపల్లి, వెల్గటూర్, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్.

**రాజన్న సిరిసిల్ల:** సిరిసిల్ల క్రైం, చందుర్తి, రుద్రంగి, వేములవాడ రూరల్, బోయినిపల్లి, వీర్నపల్లి, ఇల్లంతకుంట.

ఇంటర్వ్యూ తేది: 19-01-2026

ప్రజాజ్యోతి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ టు ఉమెన్స్‌కాలేజ్ రోడ్, భగత్‌నగర్, కరీంనగర్.
సంప్రదించాల్సిన నంబర్: 8333998076



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 15-1-2026 పేజీలు : 15


## కాంగ్రెస్ ప్రభుత్వంతో పేదల సొంతింటి కల సాకారం

- 47 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్, జనవరి 14 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల సొంతింటి కల సాకారం అవుతోందని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని 2, 3, 4, 5 వార్డుల్లో అర్హులైన 47 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నూతన నిర్మాణాల కోసం బుధవారం భూమి పూజలు, శంకుస్థాపనలు నిర్వహించి, ఇళ్ల మంజూరు పత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళు ్ల మంజూరు చేస్తూ వారికి భరోసా కల్పిస్తున్నదని అన్నారు. సొంత ఇల్లు లేని పేదలకు ఇంటి యజమానులుగా మారే అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతోందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరిట పేదలను మోసం చేసిందని, ఒక్క ఇల్లు కూడా అందించలేదని...

మిగతా 4లో...

## బీఆర్ఎస్ పాలన దోపిడీమయం

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



**ధర్మపురి, జనవరి14:** బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని దోచు కున్నారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు మార్ విమర్శించారు. ధర్మపురి పట్ట ణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో బుధవారం ఆయన విలేకరు లతో మాట్లాడారు. కేటీఆర్ చేస్తున్న డ్రామాలు ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నమేనని ఆయన తీవ్రంగా విమర్శించారు. కృష్ణా జలాల అంశం లో ప్రజలను కావాలని తప్పుదోవ పట్టిస్తున్న బీఆర్ఎస్, గతంలో ఈ అంశంపై చర్చకు వస్తే అసెంబ్లీ నుంచి పారిపోయిందన్నారు. కృష్ణా- గోదావరి జలాల వినియోగంపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముం దుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యు లు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్య క్షులు దినేష్, ఆలయ ధర్మకర్తల మం డలి చైర్మన్ జక్కు రవీందర్, మండల కాంగ్రెస్ ఉపాధ్య క్షులు రాజేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ పాల్గొన్నారు.

## వీణవంక మినీ మేడారం మహాజాతరకు మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం



**వీణవంక, జనవరి14 (ప్రజాజ్యోతి)** వీణవంక గ్రామంలో రెండు సంవత్సరాలకు ఒకసారి పాడి రామకృష్ణా రెడ్డి మరియు యూప్ టీవీ టూరిటో ఫౌండర్ ఢ సీఈవో పాడి ఉదయ్ నందన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న..

2లో...

# వీణవంక మినీ మేడారం మహాజాతరకు మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం

**వీణవంక, జనవరి14 (ప్రజాజ్యోతి)**

వీణవంక గ్రామంలో రెండు సంవత్సరాలకు ఒకసారి పాడి రామకృష్ణా రెడ్డి మరియు యూప్ టీవీ టూరిటో ఫౌండర్ ఢ సీఈవో పాడి ఉదయ్ నందన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న వీణవంక మినీ మేడారం శ్రీ సమ్మక్క--సారలమ్మ జాతర ఈ 2026 సంవత్సరంలో 50వ సంవత్సరాలు పూర్తి చేసుకోబోతోంది.ఈ సందర్భంగా ఈ నెల 28వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఆధ్యాత్మిక వేడుకలు మరియు వీణవంక మినీ మేడారం శ్రీ సమ్మక్క--సారలమ్మ మహాజాతరలో పాల్గొనాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను పాడి ఉదయ్ నందన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జాతర విశేషాలను మంత్రికి వివరించి, 50వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. దీనికి మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్పందిస్తూ, జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు



అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.50వ సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న ఈ చారిత్రక మహాజాతరకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# ముగ్గులతో మురిసిన మామిడిపల్లి

**-ఉత్సహంగా పాల్గొన్న మహిళలు, చిన్నారులు - ఆకట్టుకున్న రంగవల్లులు**

**కోనరావుపేట,జనవరి.14(ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు అంబరాన్నంటాయి. భోగి పర్వదినం పురస్కరించుకొని శ్రీ మహాదేవ శివాలయంలో ఆవరణలో ఏర్పాటు చేసిన వేదికలో పెద్ద ఎత్తున మహిళలు, చిన్నారులు పాల్గొని, సంక్రాంతి పండుగ విశిష్టత కూడిన చిత్రాలతో ముగ్గులు వేసి విశేషంగా అకట్టుకున్నారు. అనంతరం ప్రథమ బమతి గెలిచిన జంగిలి మమత, ద్వితీయ బమతి నూకలమరి మౌనిక, తృతీయ బమతి కులేరు శైనితతో పాటు ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి,ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, పాలకవర్గ సభ్యులు బమతులను అందజేశారు. అంతేకాకుండా గ్రామపంచాయతీ కార్మికులకు సైతం బమతులను అందజేశారు. సర్పంచ్ లక్మరెడ్డి మాట్లాడుతూ మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి పోటీలలో ఉత్సహంగా పాల్గొనడం సంతోషకరమన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ



ముగ్గులలో తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించడం హర్షనీయమన్నారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞథలు తెలిపారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయులు కొడిమ్యాల శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు కస్తూరి స్వప్న, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్‌కు ఘన సన్మానం

**కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ**

**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 14 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఇటీవల స్వామి వివేకానంద స్ఫూర్తి పుష్కర అవార్డు అందుకున్న మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ను బుధవారం రోజున శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదాసి సతీష్. తాండ్ర గోవర్ధన్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు పాల్గొన్నారు.



# యువకులకు క్రీడా కిట్టు పంపిణి

**చిగురుమామిడి, జనవరి 14, (ప్రజాజ్యోతి)**

చిగురుమామిడి మండల కేంద్రములో రాష్ట్ర ప్రభుత్వం పంపిణి చేస్తున్న క్రికెట్ కిట్ ను గ్రామ యువకులకు తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్, చిటమల్ల రవీందర్ పంపిణి చేశారు. ఈ సందర్బంగా గీకురు రవీందర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత వ్యసనాలకు అలవాటు పడి పెడ దారి పట్టకుండా క్రికెట్ కిట్లను పంపిణి చేయడం సంతోషమన్నారు. యువకుల్లో క్రీడా నైపుణ్యం, క్రీడా స్ఫూర్తి పెంపొందించడమే కాకుండా మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం కలుగుతుందని అన్నారు. క్రీడా సామాగ్రి అందజేసిందున గ్రామ యువకులు మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమములో బుర్ర శ్రీనివాస్ గౌడ్, బెజ్జంకి అంజయ్య, వార్డు సభ్యులు పోతర్ల శివాంజనేయులు, చెరుకు చిన్న సమ్మయ్య, నాగేల్లి హరీష్, గుజ్జుల రాజు, ముద్ర వేణి కుమార్, లోక తిరుపతిరెడ్డి, కోటి తో పాటు యూత్ సభ్యులు క్రీడాకారులు అన్న కోటి,సంపత్, అరవింద్, శ్రీకాంత్ సాయియషస్వి, హరీష్, చందు తదితరులు పాసల్గొన్నారు.



# కైట్ ఫెస్టివల్ నిర్వహించిన మాజీ వార్డ్ మెంబర్ దంపతులు



**ఎల్లారెడ్డిపేట జనవరి 14 ప్రజాజ్యోతి**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మాజీ వార్డ్ సభ్యులు దాసరి గణేష్ పూర్ణిమా దంపతులు కైట్ ఫెస్టివల్ డే సందర్భంగా పిల్లలకు పతంగులు ,దారం పంపిణీ చేశారు చైనా మాంజెం దారం వాడొద్దని పిల్లలకు తెలియజేస్తూ పంపిణీ చేశారు ఈ ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండ రమేష్ పెంజర్ల దేవయ్య ,రాజిరెడ్డి, స్కైలాబ్ ,శ్రీనివాస్ ,దండు నరసయ్య, సతీష్ ,చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

**ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్**



**ఎల్లారెడ్డిపేట జనవరి 14 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాసునగరం గ్రామంలో నిర్వహించిన “అరైవ్ అలైవ్ “రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రోడ్డు భద్రత పోలీస్ శాఖ బాధ్యత మాత్రమే కాదని ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చును తెలిపాడు. ప్రతి వ్యక్తి మోటార్ సైకిల్ నడిపేవారు విధిగా హెల్మెట్ హెల్మెట్, కారు నడిపేవారు సీటు బెల్ట్, ఫోను మాట్లాడుతూ ద్విచక్ర వాహనాల నడుపుట వలన అనేక రోడ్డు ప్రమాదాలు నమోదవుతున్నాయని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించి సురక్షితంగా ఇంటికి చేరాలన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి, పోలీసులు హరిదాస్ నగర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంగళపల్లిలో ముగ్గుల పోటీలు

**చొప్పదండి, జనవరి 14 (ప్రజా జ్యోతి):**



చొప్పదండి మండలంలోని మంగళపెల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో ముగ్గుల పోటీ నిర్వహించారు. పోటీలో భాగంగా ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సర్పంచ్ పెద్దెల్లి శారద సురేష్,ఉపసర్పంచ్ ఏవన్ రెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ యువ నాయకుడు ఒరిగాల శేఖర్,మాజీ గ్రంథలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ నాయకులు ఏనుగు స్వామి రెడ్డి, గాండ్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితా పై సమావేశం



**చొప్పదండి, జనవరి 14 (ప్రజా జ్యోతి):**
ముసాయిదా ( డ్రాఫ్ట్ )పోలింగ్ స్టేషన్ల జాబితా పై చొప్పదండి పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం కమిషనర్ నాగరాజు వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఎండి అజ్జు( బిఆర్ఎస్), నిజానపురం చందు ( కాంగ్రెస్), సిహెచ్ శ్రావణ్ కుమార్ (బిజెపి), చిల్ల వెంకటేశం( టీడీపీ) తదితరులు హాజరయ్యారు. ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితా పై ఎలాంటి అభ్యంతరాలు లేవని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నపాపయ్యపల్లి లో ఘనంగా కాట్రావుల పండుగ



**జమ్మికుంట, జనవరి14 ( ప్రజాజ్యోతి):**
హుజురాబాద్ మండలం చిన్నపాపయ్యపల్లి లో వ్యవసాయ బావుల వద్ద సంక్రాంతి పండుగ సందర్భంగా రైతులు కాట్రావుల పండుగ వైభవంగా నిర్వహించారు. ఎడ్లు, పశువులకు స్నానాలు చేయించి, కొమ్ములకు జాజు పూసి, పూల దండలువేసి తోరణాల కింది నుంచి పశువులను నడిపించారు. పూర్వం రైతులు కాట్రావుల పండుగను ప్రతి ఏటా గ్రామంలో చేసేదని, కనుమరుగైపోతున్నా పండుగని మళ్ళీ ఈ సంవత్సరం నిర్వహించినట్లు సర్పంచ్ చల్లూరి చిరంజీవి తెలిపారు. అప్పట్లో పశువులు, నాగటెద్దులు, పాడిగేదెలతో రైతుల కొట్టాలు కళకళలాడేవి. ఇపుడు కాట్రావుల పండుగను జరుపుకునే రైతులే కరువైన నేపథ్యంలో చిన్నపాపయ్య పల్లి గ్రామంలో ఈ ఆచారాన్ని కాపాడుతూ రైతులు ఆదర్శంగా నిలిచారు. ఇక నుండి ప్రతి ఏటా ఇలాగే కాట్రావుల పండుగను జరుపుకుంటామని స్థానిక రైతులు తెలిపారు. రైతులు ఈ సంప్రదాయిన్ని కొనసాగించాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

**రూ.8200/- స్వాధీన పరుచుకున్న పోలీసులు**


మండలంలోని కమ్మర్ ఖాన్ పేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై ధర్మారం ఎస్సై ఎం.ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి దాడులు చేశారు. పేకాట ఆడుతున్న వ్యక్తుల వద్ద నుండి 8200/-రూపాయలు స్వాధీన పరుచుకున్నారు. కమ్మర్ ఖాన్ పేట గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులను పట్టుకోగా,ఐదుగురు వ్యక్తులు పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం. ప్రవీణ్ కుమార్ తెలిపారు.



# తాజా మాజీ ఎంపిటిసి బోలమల్ల కౌసల్య శంకర్ లకు సన్మానం

**టి జి పి ఏ రాష్ట్ర నాయకులు దార మధు**

**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 14 (ప్రజా జ్యోతి):**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ బొలమల్ల కౌసల్య శంకర్ల దంపతులను తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టీజీ పిఏ రాష్ట్ర నాయకుడు మంథని గురుకుల పాఠశాల కళాశాల బాలురు పేరెంట్స్ కమిటీ చైర్మన్ దార మధు.శాలువా మెమొంట్లతో. ఘనంగా సత్కరించారు. ప్రజాసేవలో వీరి పాత్రను గుర్తించి సన్మానించినట్లు ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో .పనికెలా ప్రతి పనికిల ప్రదీప్ కూతురు రాజేందర్ పనికిల అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో సంక్రాంతి ముగ్గుల సందడి

**ఆకర్షణీయంగా ముగ్గులు వేసిన మహిళలు**

**సర్పంచ్ ల చేతుల మీదుగా మహిళలకు బహుమతులు అందజేత**

**ధర్మారం,జనవరి14(ప్రజా జ్యోతి న్యూస్):**
తెలుగు సంస్కృతికి అద్దం పట్టేలా మహిళలు సంక్రాంతి పండుగ సందర్భంగా ధర్మారం మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ ల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించగా మహిళలు ఆకర్షణీయమైన ముగ్గులు వేసి అబ్బురపరిచారు. ప్రతి గ్రామంలో మహిళలు ముగ్గుల పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.మండలంలోని ఖిలావనపర్తి గ్రామంలో కీ.శే. కీర్తి మహేందర్ ,మోతే శశిధర్ ల జ్ఞాపకార్థం, సర్పంచ్ మోతే కనుకయ్య,పత్తిపాక సర్పంచ్ మందాల శ్రావణి హరీష్, కమ్మర్ ఖాన్ పేట సర్పంచ్ ఇరుగురాల మహేష్, కటికనపల్లి సర్పంచ్ చేపూరి లచ్చయ్య ఆధ్వర్యంలో మహిళా మణులకు ముగ్గుల పోటీలు నిర్వహించి, ఆకర్షనీయమైన ముగ్గులు వేసిన మహిళలను గుర్తించి వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు మోతె కావ్య వెంకటస్వామి, పూసాల మల్లేశం,ప్రమోద్ రెడ్డి,వార్డు సభ్యులు రేగుల హరీష్, తోడేటి సాగర్,సాగంటి కుమార్,తాళ్లపల్లి భాస్కర్, తొట్ల అనిల్పత్తిపాక పంచాయతి కార్యదర్శి తాళ్ల కిరణ్, వార్డు సభ్యులు ఏదుల్ల.అంజయ్య, గాజుల మునీందర్, ఎల్మదాసరి అంజమ్మ,జిల్లాల కాంతా రాజు,కాంపెల్లి కొమురయ్య,కర్నే నరేష్, రేషవేణి మహేష్,ఖమ్మర్ ఖాన్ పేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎట్నెనీ మహేందర్,ఉపాధ్యక్షులు పెట్టేం తిరుపతి,ప్రధాన కార్యదర్శి పులిపాక కనకయ్య, వార్డు సభ్యులు పులిపాక శ్రీనివాస్,కదాసి ప్రసాద్, యాదగిరి,నేరెళ్ల శరణ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి**

**కొనరావుపేట: జనవరి.14(ప్రజా జ్యోతి):**
క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి అని ఎస్ఐ కె ప్రశాంత్ రెడ్డి సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అన్నారు మంగళవారం మండలకేంద్రంలో కొనరావుపేట వాలీబాల్ ప్రీమియర్ లీగ్ సీజన్ 1 టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం లో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు ప్రీమియర్ లీగ్ సీజన్ 1విన్నర్ టీమ్ పవర్ హిట్టర్స్ రన్నర్స్ డెడ్లీ డిఫెండర్ 3వ వాలీ స్ట్రైకర్స్ 4వ బిగ్ రెబల్స్ ఆర్గనైజర్ జట్లకు బహుమతి ప్రధానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే క్రీడలు యువతను మంచి మార్గంలో వెళ్లే విధంగా ప్రోత్సహిస్తాయని, క్రీడల వల్ల యువత శారీరకంగా, మానసికంగా, ఉల్లాసంగా ఉండేలా దోహదపడతాయన్నారు. క్రీడాకారుల మధ్య స్నేహభావం పెంపొందించడంతోపాటు క్రమశిక్షణ నేర్పుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని, టోర్నమెంట్ ద్వారా మండల యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ ఐక్యత, ఆరోగ్యకరమైన వాతావరణం పోటీ భావనను మరింత బలపరచడం ముఖ్య ఉద్దేశమన్నారు. గెలుపు, ఓటములు క్రీడల్లో సహజమని, వాటిని క్రీడాకారులు సమానంగా స్వీకరించాలన్నారు ముఖ్య అతిథిగా ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి సర్పంచులు బాలాజీ నరేష్ నాయక్ లక్ష్మారెడ్డి వెంకటేష్ గౌడ్ ఉపసర్పంచ్లు జింక రేవతి సంపత్ నాయకులు గొట్టే రామచంద్రం శ్రీకాంత్ నాగరాజు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## మొట్లపల్లి గ్రామంలో ముగ్గుల పోటీలు

**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 14 (ప్రజా జ్యోతి):**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా రంగవల్లిక పోటీలను.గ్రామ సర్పంచ్ తుల మనోహర్రావు ఆధ్వర్యంలో. బుధవారం రోజున నిర్వహించారు. విజేతలకు. పోటీలో పాల్గొన్న మహిళలందరికీ. సర్పంచ్ మనోహర్ రావు తల్లిదండ్రులు కీర్తిశేషులు తుల కిషన్ రావు శకుంతల జ్ఞాపకార్థం. ఆంధ్ర ప్రభ దినపత్రిక విలేఖరొమేకల మల్లేష్ యాదవ్. తల్లి కీర్తిశేషురాలు. యశోదౌదొమ్మటి రవి. తండ్రి కీర్తిశేషులు. చంద్రయ్యల జ్ఞాపకార్థం బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంతో పేదల సొంతింటి కల సాకారం

### - 47 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ

### - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్, జనవరి 14 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల సొంతింటి కల సాకారం అవుతోందని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని 2, 3, 4, 5 వార్డుల్లో అర్హులైన 47 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నూతన నిర్మాణాల కోసం బుధవారం భూమి పూజలు, శంకుస్థాపనలు నిర్వహించి, ఇళ్ల మంజూరు పత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తూ వారికి భరోసా కల్పిస్తున్నదని అన్నారు. సొంత ఇల్లు లేని పేదలకు ఇంటి యజమానులుగా మారే అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతోందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పేరిట పేదలను మోసం చేసిందని, ఒక్క ఇల్లు కూడా అందించలేదని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. సుల్తానాబాద్ పట్టణంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, పట్టణం సుందరంగా మారుతోందని పేర్కొన్నారు. గతంలో నిర్వీర్యమైన అభివృద్ధి పనులు కాంగ్రెస్ హయంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో సుల్తానాబాద్ పట్టణాన్ని నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. పాత తాలూకాలో ఉన్న కార్యాలయాలు, టీబీ ఆసుపత్రి సహా పలు కార్యాలయాలను ఇతర ప్రాంతాలకు తరలించడం ద్వారా అప్పటి ప్రభుత్వానికి సుల్తానాబాద్‌పై సవతి తల్లి ప్రేమ కనిపించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతన బస్సు డిపో, బైపాస్ రోడ్డు, సుల్తానాబాద్‌లో



సెంట్రల్ లైటింగ్, డబుల్ లైన్ రోడ్లు సహా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, పట్టణం గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మరింత అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, మున్సిపల్ అధికారులు, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అంతటి అనయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మునిపల ప్రకాష్ రావు, బిరుదు సమత కృష్ణ, గాజుల రాజమల్లు, ఎండీ నిషాద్, రఫిక్ ఉట్ల, వర ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు వేగోళం అబ్బయ్య గౌడ్, దానాయక్ దామోదర్ రావు, తొర్రికొండ వర ప్రదీప్ గరిగే శ్రీనివాస్ ప్రభాకర్ మహేందర్, శ్రీగిరి శ్రీనివాస్, కార్యకర్తలు, వివిధ వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

# జయవరంలో సంక్రాంతి సంబరం ముగ్గుల పోటీలతో వెల్లివిరిసిన పండుగ శోభ





**వేములవాడ, జనవరి, 14: ప్రజాజ్యోతి.** సంక్రాంతి పండుగను పురస్క రించుకుని వేములవాడ రూరల్ మండలం, జయవరం గ్రామంలో... సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. గ్రామ సర్పంచ్ ఎంద్రాల ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ముగ్గుల పోటీలు గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మన సంస్కృతి, సంప్రదాయాలనుప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామానికి చెందిన మహిళలు, యువతులు మరియుచిన్నారులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.. బుధ వారం రోజుభోగిసందర్భంగా. తెల్లవారుజాము నుండేమహిళలు పోటీపడి రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో గ్రామంలోని వీధులను అందంగా తీర్చిదిద్దారు. గ్రామీణ నేపథ్యం, హరిదాసులు, బసవన్నల ఆకృతులతో కూడిన ముగ్గులు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటు చేసినకార్యక్రమంలోసర్పంచ్,ఎంద్రాల.ప్రసాద్,మాట్లాడుతూ,పల్లెల్లోపండుగవాతావరణాన్ని పెంపొందించడానికి, మహిళల్లోని సృజనాత్మకతను ప్రోత్సహించడానికి ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.. సంక్రాంతి అంటేనే మన సంప్రదాయాలకు ప్రతీక అని, యువత ఇటువంటి వేడుకల ద్వారా మన మూలాలను గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. ?ముగ్గుల పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలను ఎంపిక చేసి, వారికి సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా, పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ఈ సందర్భంగా సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గసభ్యులు,గ్రామపెద్దలుమరియుపెద్దసంఖ్యలోగ్రామస్తులు పాల్గొన్నారు..

# సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించిన మట్ట వెంకటేశ్వర్ రెడ్డి యువసేన్యం

**ముస్తాబాద్, జనవరి 14( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ గ్రామంలో మట్ట వెంకటేశ్వర్ రెడ్డి యువసేన్యం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామ మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో మొదటి బహుమతి పుల్లూరి రచన, రెండో బహుమతి పూస అనూష, మూడో బహుమతి దబ్బేడ అనుశ్రీ గెలుచుకున్నారు. గెలుపొందిన వారికి గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ తల్లా విజయ్ రెడ్డి, డాక్టర్ చింతోజు శంకర్, డా.రాజారాం , ఎస్సై సిహెచ్ గణేష్ మరియు పాలకవర్గ సభ్యులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, తాంద్ర



గోపాల్, గంగాల రాజేష్, తుమ్మ రాజేందర్, అబ్రమేని ప్రశాంత్, పర్స అఖిల్, అబ్రమేని అరుణ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గృహ జ్యోతి పథకం గ్రీటింగ్ కార్డుల ఇంటింటా పంపిణీ

**ఎల్లారెడ్డిపేట జనవరి 14( ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని



రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో బుధవారం రోజున ప్రభుత్వము అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం గ్రీటింగ్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ చెస్ సిబ్బంది లబ్ధిదారులకు కార్డులను అందజేశారు .గృహ జ్యోతి పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందించడం జరుగుతుందని ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మంత్రి మల్లు భట్టి విక్రమార్క వినియోగదారులకు పంపించారు. వాటిని చెస్ ఉద్యోగులు మహేష్ వాటిని పంపిణీ చేశారు.

# హైకోర్టు సెక్షన్ ఆఫీసర్ ను సన్మానించిన రెడ్డి సంఘం సభ్యులు



**తిమ్మాపూర్ జనవరి 14 ( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన రైతు బిడ్డ కేతిరెడ్డి ముకుందరెడ్డి కూతురు నికిత రెడ్డి ఇటీవల హైకోర్టు సెక్షన్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించిన సందర్భంగా రెడ్డి సంఘం సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గంకిడి లక్మరెడ్డి అలాగే పాలక వర్గం, తిమ్మాపూర్ రెడ్డి సంఘం అధ్యక్షుడు కేతిరెడ్డి అంజిరెడ్డి మహాత్మనగర్ రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షులు ఎడ్ల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహణ

**ముస్తాబాద్, జనవరి 14( ప్రజా జ్యోతి ):** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముస్తాబాద్ గ్రామంలో మట్ట వెంకటేశ్వర్ రెడ్డి యువసైన్యం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులతో తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమంతో గ్రామంలో పండుగ వాతావరణం ఉట్టిపడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎస్ఐ గణేష్, పీపుల్స్ హాస్పిటల్ డాక్టర్లు చింతోజు శంకర్, చింతోజు రాజారాం, చింతోజు అర్చన హాజరై పోటీలను ప్రారంభించారు. అలాగే గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ తాళ్ళ విజయ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి పాల్గొని విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అదేవిధంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ మేనేజర్లు, వార్డు సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ముగ్గులు మన తెలుగు సంస్కృతికి ప్రతీకలని, మహిళల ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.



# వినాయక కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

## విజేతలకు నగదు అందజేత



**జమ్మికుంట జనవరి 14 (ప్రజాజ్యోతి) :**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో వినాయక కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపే సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా మహిళలు అందంగా రంగురంగుల ముగ్గులు వేసి తమ ప్రతిభను కనబరిచారు. ప్రధమ బహుమతిగా రూ.2000, ద్వితీయ బహుమతిగా రూ.1000, తృతీయ బహుమతిగా రూ.500 నగదు బహుమతులు డాక్టర్ రఘుపతి రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు విట్టల్ రావు, గుర్రం మల్లికార్జున్ చేతుల మీదుగా, కమిటీ సభ్యులు అందజేశారు..ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు డాక్టర్ రఘుపతి రెడ్డి గుండా సదానందం, రంగు సత్యనారాయణ, బుర్ర మల్లికార్జున్, అధ్యక్షులు యల్ల శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ బజ్జూరి శ్రీనివాస్, తనువుల రామారావు, అంబాల శ్రీరామ్, కోశాధికారి నాంపల్లి ప్రకాష్, బైరం భాస్కర్, ముఖ్య సలహాదారులు విజయగిరి నాగర్జున, గూడూరి మల్లారెడ్డి, రంగు ప్రవీన్, రంజిత్, తాడం రమేష్ కందికట్ల శ్రీనివాస్ క్యాతం ప్రకాష్ పాల్గొన్నారు.

# సీఎన్సీ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కదారి కళాధర్ రెడ్డి కన్నుమూత

**రామగిరి జనవరి 14 (ప్రజాజ్యోతి) :**
సెంటినరీ కాలనీకి చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఉపాధ్యక్షులు కదారి కళాధర్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన అకాల మరణం పట్ల లయన్స్ క్లబ్ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు తీవ్ర దిగ్భ్రాంతి, విషాదం వ్యక్తం చేశారు. విద్య, ఉద్యమం, సేవ రంగాల్లో ఆయన చూపిన అంకితభావం సమాజానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన చేసిన సేవలను పలువురు గుర్తు చేసుకున్నారు. సెంటినరీ కాలనీ ప్రాంతంలో రామగిరి విద్యాసంస్థను స్థాపించి ఎంతోమందికి నాణ్యమైన విద్యను అందించి సమాజాభివృద్ధికి విశేషంగా కృషి చేశారనీ, అలాగే తెలంగాణ ఉద్యమంలో 'విద్యావంతుల వేదిక' చైర్మన్‌గా పనిచేస్తూ ఉద్యమానికి బలమైన మద్దతు అందించారనీ మననం చేసుకున్నారు. ప్రస్తుతం సింగరేణి సంస్థల్లో ఫారెస్ట్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తూ సింగరేణి అధికారులతో, యూనియన్ నాయకులు కార్మికులతో, స్థానిక ప్రజలతో సన్నిహిత సంబంధాలను కళాధర్ రెడ్డి కొనసాగించారు. లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా అనేక సేవా కార్యక్రమాలకు నాయకత్వం వహించి, పేదలు, నిరుపేదలు, విద్యార్థుల కోసం ఎన్నో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారని క్లబ్ సభ్యులు గుర్తు చేశారు. సేవాభావం, నిజాయితీ, సమాజంపై అపారమైన ప్రేమతో ఆయన అందరి మన్ననలు పొందారని పేర్కొన్నారు. విద్య, ఉద్యమం, సేవ ఈ మూడు రంగాల్లోనూ ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు. కదారి కళాధర్ రెడ్డికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన అంత్యక్రియలు ఆయన స్వస్థలమైన సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలో జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నేతలు, విద్యా సంస్థల ప్రతినిధులు, ప్రజలు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు.



# కమనీయం రమనీయం..శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణం

## మల్కపేట రామాలయంలో

### కళ్యాణ వేడుకలో సతీ సమేతంగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

**కొనరావుపేట: జనవరి.14(ప్రజా జ్యోతి):**
కమనీయం రమణీయం శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణం కోనరావుపేట మండలం మల్కపేట గ్రామం లోని రామాలయంలో ఏకాదశి బుధవారం రోజున ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రాల సాక్షిగా స్వామివారికి కళ్యాణం జరిపించగా పుణ్య దంపతులు చల్మెడ సునీల- లక్ష్మి నరసింహ రావు సమక్షంలో గోదా రంగనాయకుల కళ్యాణం ఎంతో కన్నుల పండుగ జరిగింది. వేడుకను తిలకించడానికి మండలంలోని పలు గ్రామ ప్రజలు, భక్తులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలి





రావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అర్చకులు స్వామి వారికి కళ్యాణం జరిపించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ వేడుకలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, గ్రామ సర్పంచ్ బోయిని దేవరాజు,బి ఆర్ స్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య ఉపసర్పంచ్ బీరయ్య, సర్పంచులు బొజ్జ మల్లేశం, మాజీ సర్పంచులు వంశీ, నాయకులు మహేందర్, బొల్లారం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి ఆలయంలో ముగిసిన ధనుర్మాస వేడుకలు

**సుల్తానాబాద్, జనవరి 15 ( ప్రజా జ్యోతి ):**
సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో గత నెల రోజులుగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ధనుర్మాస ఉత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. డిసెంబర్ 16వ తేదీ నుంచి ప్రారంభమైన ఈ వేడుకలు 30 రోజుల పాటు కొనసాగాయి.ధనుర్మాసంలో ప్రతిరోజూ తెల్లవారుజామున ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుప్పావైకి సంబంధించిన 30 పాశురాలను భక్తులు సామూహికంగా అనుసంధానం గావించారు. ఆలయ అర్చకులు సావిత్రి శ్రావణ్ కుమార్, హరిణి దంపతులు ప్రతిరోజూ భక్తులతో కలిసి పాశు రాల అనుసంధాన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.తిరుప్పావై ఉత్సవాల్లో భాగంగా రెండు రోజుల క్రితం గోదా రంగనాయకుల కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం 30వ పాశురం అనుసంధానంతో ధనుర్మాస వేడుకలు ముగిశాయి.ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో 30 రోజుల పాటు ధనుర్మాస వేడుకలను విజయవంతంగా నిర్వహించిన అర్చకులు సావిత్రి



శ్రావణ్ కుమార్, హరిణి దంపతులను ఆలయ భక్త బృందం ఘనంగా సత్కరించింది. వారి సేవలను భక్తులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి కోఆర్డినేటర్ సాదుల సుగుణాకర్ సునీత దంపతులు, వెంకటేశ్వర శరణాగతి దీక్షల ప్రతినిధులు వాసాల రవీందర్, దొడ్ల సందీప్, రాంప్రసాద్, స్వరూప, మారాల వనజ, మాటేటి అనిత, గౌరీ, సింధు, పాపని రమ, సుజాత, రమ్య, సంజన, వనిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బీమేశ్వర స్వామీదర్శనంచేసికొన్న సీరియల్ నటుడు హనుమండ్ల ప్రణయ్

**వేములవాడ, జనవరి, 14: ప్రజాజ్యోతి.**
వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని ప్రముఖ సీరియల్ నటుడుహనుమండ్ల.ప్రణయ్,దర్శించుకున్నారు.ఈసందర్భంగాసా ్వమి వారికి, ప్ర త్యేక వూజలు, నిర్వవిాంచి, వెుుక్కులు చెల్లించుకున్నారు.అనంతరం స్వామివారి మండ పంలో ఆలయఅర్చకులు ఆయ నకు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా హనుమండ్ల ప్రణయ్ మాట్లాడుతూ, సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే ముందు భీమేశ్వర స్వామి దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.తాను ఇప్పటివరకు 16కు పైగా సీరియళ్లలోనటించినట్లుపేర్కొంటూ, భీమేశ్వస్వామిఆశీస్సులతో మరింత మంచి అవకాశాలు రావా




లని కోరుకున్నట్లు తెలిపారు.

# తిమ్మాపూర్ లో పాలకవర్గం చే ముగ్గుల పోటీలు, బహుమతి ప్రధానం



**ఎల్లారెడ్డిపేట జనవరి 14 (ప్రజా జ్యోతి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో బుధవారం రోజున గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజలకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు .పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ ,ద్వితీయ ,తృతీయ ,కన్సోలేషన్ బహుమతిని గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ సర్పంచి అందే సుభాష్ ,ఉపసర్పంచిజజ్జరి దేవేందర్ ,వార్డు సభ్యులు కొండ ప్రశాంత్ ,కన్నమణి ప్రకాష్, కరికె ప్రశాంత్, పడిగెల వినోద , కొలకాని నరసవ్వ, జ్యోతి, పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# అయ్యప్ప గుడిలో మకర సంక్రాంతి వేడుకలు



**వేములవాడ, జనవరి, 14: ప్రజాజ్యోతిః**
వేములవాడ పట్టణం లోని అయ్యాప్పా దేవాలయంలో బుధవారంరోజున అయ్యప్ప దేవాలయంలో అంగరంగ వైభవం గా,కార్యక్రమాలుజరిగినవి..మకరసంక్రాతిపండుగసందర్భంగా, అయ్యప్ప ఆలయములో బుధ వారం రోజున అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉదయము 6 గంటలకు అయ్యప్ప స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రా భిషేకములువేదబ్రాహ్మణోత్వములతో ప్రధానార్చకులు దేవరాజ్య యశ్వంత్,గురుస్వామిఆధ్వర్యంలో అభిషేకములు జరిగినవి.ఉదయము ఎనిమిది గంటల నుండిఅయ్యప్పస్వామిదేవాలయము రంగురంగుల ముగ్గుల కార్యక్రమము వేములవాడ పట్టణ మహిళ సోదరీ మణులు, పిల్లలు అందరూ ముగ్గులు వేశారు సాయంత్రము మూడు గంటలకు అయ్యప్పస్వామి ఆభరణములు అయ్యప్ప స్వామి దేవాలయము అధ్యక్షుడు,కొండదేవయ్యఇంటినుండిఊరేగింపుగాభీమేశ్వరాలయము వెళ్లి స్వామిని దర్శనం చేసుకుని అక్కడనుండిఅయ్యప్ప స్వామి దేవాలయం చేరుకొని స్వామి వారికి ఆభరణములు అలంకచారు శబరిమలై లో మకర జ్యోతి దర్శనం ఇక్కడ కూడా అయ్యప్ప స్వామి దేవాలయంలో టీవీలలో అయ్యప్పస్వామి జ్యోతిని భక్తులు వీక్షించినారు..మకర జ్యోతి దర్శనము తర్వాత అయ్యప్ప స్వామి ఆభరణాలను భక్తులు దర్శించుకొన్నారు .దేవాలయంలోఅయ్యప్పస్వాములు,తీర్థప్రసాదములుస్వీకరించారు.అయ్యప్ప స్వామి ఆశీర్వాదము తో అయ్యప్ప స్వామి దేవాలయం లో అయ్యప్ప భక్తులు మాల విర మణ చేశారు..అయ్యప్పస్వామిదేవాలయముఅధ్యక్షులు,దేవయ్యమాట్లాడుతూస్వామిసేవగత33సంవత్సరాలునుండిచేసుకునేఅయ్యప్పఅవకాశం కల్పించారు.ఇట్టి కార్యక్రమంలోఆలయ కమిటీ, భక్తులు, గురుస్వామి, అర్చకులు, పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్ ల డ్రాఫ్ట్ పై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

**జమ్మికుంట, జనవరి14( ప్రజాజ్యోతి ):**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ స్టేషన్ ల డ్రాఫ్ట్ పబ్లికేషన్ పై రాజకీయ పార్టీల నాయకులతో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సమావేశం నిర్వహించారు. ప్రతి వార్డులో పోలింగ్ స్టేషన్ లలో ఫిర్యాదుల మేరకు మరొక్కసారి పునః పరిశీలిస్తున్నామని ఆయన అన్నారు. పార్టీల నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చిన పోలింగ్ స్టేషన్ ల సమస్యలను 2రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ వాణి లతో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# వార్డు వారిగా సమస్యలు తెలుసుకుంటున్న సర్పంచ్

**అప్పల నాగభూషణం**

**కోనరావుపేట: జనవరి.14(ప్రజా జ్యోతి):**
గ్రామంలోని ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు వార్డుల వారిగా పర్యటిస్తున్నట్లు సర్పంచి తెలిపారు కొనరావుపేట మండలం నాగారం గ్రామంలో సర్పంచ్ అప్పాల నాగభూషణం ప్రత్యేకంగా వార్డువారిగా ప్రజల యోగాక్షేమాలు సమస్యలపై. పర్యటిస్తున్నామని సూచించారు ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో పర్యటిస్తూ తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతులపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలు చెప్పిన సమస్యలను నోటు చేసుకుంటూ, వాటిని త్వరితగతిన



పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ముఖ్యంగా తాగునీరూ వీధిదీపాల, ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తెలపాలని అన్నారు.ప్రతి వార్డులో ప్రజలతో ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తూ, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అందరి సహకారం అవసరమని సర్పంచ్ అన్నారు.వార్డు వారిగా సమస్యలు తెలుసుకునే ఈ కార్యక్రమానికి గ్రామస్తుల నుంచి మంచి స్పందన లభిస్తోంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గంగయ్య ప్రశాంత్ లక్ష్మణ్ రామచంద్రం పాల్గొన్నారు,

# వినూత్న రీతిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

**వేములవాడ, జనవరి, 14: ప్రజాజ్యోతిః**
రోడ్డు భద్రత పాటించే వారికి గులాబీ పువ్వులు ఇస్తూ వారిని అభినందించిన -- వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం. జాతీయ రోడ్డు భద్రత కార్యక్రమం "ూతీతీఅజవ ూశ్రీఅజవ" అనే థీమ్‌తో రోడ్డు భద్రత మీద ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని వేములవాడ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్రాజం తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకొని ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగిసి, ప్రతి వ్యక్తి క్షేమంగా ఇంటికి చేరాలనే సందేశాన్ని ఈ థీమ్ స్పష్టంగా తెలియజేస్తుంది అని తెలిపారు. వాహనదారులు ముఖ్యం గా అతివేగంగా వాహనాలు నడపకూడదు అని మద్యం సేవించి వాహనం నడపడం వల్ల మీకు మరియు ఎదుటి వారికి



ప్రమాదం అని, మోటార్ సైకిల్ లు నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించకపోవటం, కార్ లు నడిపే వారు సీట్‌బెల్ట్ ధరించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. ట్రాఫిక్ నియమాలు విధిగా అందరూ పాటించాలి అని సూచించారు.

# పోతిరెడ్డిపేటలో ఘనంగా ముగ్గుల పోటీలు

**జమ్మికుంట, జనవరి14( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేట లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామ



సర్పంచ్ మంతెన సుమలత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. మహిళలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా రంగురంగుల ముగ్గులు వేశారు.పోటీల్లో కంకణాల అక్షయ ప్రథమ బహుమతి సాధించగా, తాటికొండ శ్రావణి ద్వితీయ బహుమతి, కంకణాల సుమలత తృతీయ బహుమతి పొందారు.విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేసి అభినందించారు. అందమైన ముగ్గులతో గ్రామంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పి అందరి ప్రశంసలు పొందింది. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ బొల్లవేణి అజయ్, కార్యదర్శి గిన్నారపు లావణ్య, వార్డు సభ్యులు ఎడ్ల కుమార్, ఎలకపల్లి సాలయ్య, ఎడ్ల ప్రియాంక, సుమన్ దేవు, నూరి లక్ష్మీ, బాబు గుజుల శ్రీకాంత్, చింతరాజు కంకణాల కుమారస్వామి, జూపాక కళ్యాణి, వెంకటేశ్వర్లు, చెన్నోజు స్వరూప, రమేష్, సీఏలు తాటికొండ శ్రీలత, వెంకేపల్లి సంధ్య, డింగరి భాస్కరాచార్యులు, మామిడి రమేష్, చొల్లేటి హరికిషన్, జూపాక కృష్ణమూర్తి, కొండబోయిన సారయ్య, తంగళ్ళపల్లి సమ్మయ్య, కొంపెల్లి పాపిరెడ్డి, అయిలీ సంతోష్, కంకణాల సమ్మయ్య, పున్నం రాములు పాల్గొన్నారు.

# కల్వచర్లలో అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణోత్సవం

**రామగిరి, జనవరి 14 (ప్రజాజ్యోతి) :**
రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో 700 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ శ్రీ రుక్మిణి--సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి, గ్రామపంచాయతీ పాలకమండలి మరియు ఆలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కల్వచర్లతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ప్రాతఃకాలం నుంచే ప్రత్యేక పూజలు, వేదమంత్రోచ్చారణలతో ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గోదాదేవి శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవాన్ని సంప్రదాయ రీతిలో నిర్వహించగా, భక్తులు ఉత్సాహంగా పాల్గొని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలతో, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ వేడుకలకు ఆర్‌జీ--3 జీఎం సుంకర మధుసూదన్, మంథని సీఐ రాజు, రామగిరి ఎస్సై శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వారు ఆలయ నిర్వాహకులను, గ్రామ పెద్దలను అభినందించి, సంప్రదాయ పండుగలను ఈ విధంగా నిర్వహించడం గ్రామ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతున్నదని కొనియాడారు. కళ్యాణోత్సవం అనంతరం నృత్య కళాకారుల ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించి, వందలాది మంది భక్తులకు భోజనం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు, ఆలయ కమిటీ, స్వచ్ఛంద సేవకులు మరియు గ్రామ ప్రజలందరికీ ఆలయ కమిటీ చైర్మన్ రేండ్ల కుమారస్వామి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.



## మావోయిస్టు నేత కంకణాల రాజిరెడ్డి దంపతులను పరామర్శ



**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 14 (ప్రజా జ్యోతి)**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కిష్టంపేట్. గ్రామానికి చెందిన. మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ భార్య ఈశ్వరి అనారోగ్యంతో ఇటీవల హైదరాబాద్ డిజిపి శశిధర్ రెడ్డి ముందు లొంగిపోయారు. సంక్రాంతి పండుగ సందర్భంగా. తన స్వగ్రామమైన కిష్టంపేటలో గల తన సొంత ఇంటికి చేరుకున్నారు .అనారోగ్యంగా ఉన్న .వారిని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్.. మాజీ జెడ్పిటిసి లంక సదయ్య. మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి .కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజ నవీన సదయ్య. తదితరులు బుధవారం రోజున పరామర్శించి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట సర్పంచ్ పురుషోత్తం భాగ్య మేడుదుల కుమార్ శ్రీపతి మల్లేష్ .తదితరులు ఉన్నారు.

## ఇచ్చే హామీలకూ ఆటో డెబిట్ పెట్టండి..

**యువత రివర్స్ కౌంటర్**

**చలాన్ల ఆటో డెబిట్ వ్యాఖ్యలపై ప్రజల్లో ఆందోళన**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై కోరుట్ల బీఆర్ఎస్ మైనార్టీ యూత్ అధ్యక్షులు అతిక్ ఫైర్**

**కోరుట్ల,జనవరి 14 ప్రజాజ్యోతి**



చలాన్లను బ్యాంక్ ఖాతాలతో అనుసంధానం చేసి ఆటో డెబిట్ చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సామాన్య ప్రజల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నాయని బీఆర్ఎస్ కోరుట్ల మైనార్టీ యూత్ అధ్యక్షులు ఎండీ. అతిక్ మండిపడ్డారు. ప్రజల బ్యాంక్ ఖాతాల్లోకి ప్రభుత్వం నేరుగా చేతులు పెట్టే ఈ విధానం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఖాతాల నుంచి డబ్బులు కట్ చేయడంలో చూపిస్తున్న తొందర, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఎందుకు కనిపించడం లేదు? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆటో డెబిట్ విధానం అంత పారదర్శకంగా, సమర్థంగా ఉంటే ముందుగా ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరు గ్యారెంటీలు, నిరుద్యోగ భృతి, మహిళలకు ఇచ్చిన హామీలు కూడా అదే ఆటో డెబిట్ పద్ధతిలో ప్రజల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల ఖాతాల నుంచి డబ్బులు తీసుకోవడమే కాదు, ప్రభుత్వం ఇవ్వాల్సిన డబ్బులు కూడా అదే వేగంతో, అదే విధానంలో ఇవ్వాలన్నారు. ఈ టక్‌మని లా డబ్బులు కట్ చేసే విధానాన్ని ముందుగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, ప్రభుత్వ యంత్రాంగంపై అమలు చేసి చూపించాలి అని ఆయన సవాల్ విసిరారు. హామీలు నెరవేర్చకుండా ప్రజలపై భారం మోపడం అన్యాయమని, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలపై సోషల్ మీడియాలో యువత నుంచి తీవ్ర స్థాయిలో రివర్స్ కౌంటర్లు వస్తున్నాయని తెలిపారు. ప్రజల సహనాన్ని పరీక్షించేలా వ్యవహరిస్తే యువత ఊరుకోదని హెచ్చరించారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు యువత తగిన బుద్ధి చెబుతుందని, బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరపున పోరాటానికి సిద్ధంగా ఉందని ఎండీ. అతిక్ స్పష్టం చేశారు.

# మీడియాపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం

**- ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్టులు సిగ్గుచేటు - జేకే కేయు జెఏసి వ్యవస్థాపక సభ్యులు**



**జమ్మికుంట, జనవరి 14 ( ప్రజాజ్యోతి ):**
మీడియాపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దమన కాండకు పాల్పడుతుందని జేకే కేయు జెఏసి వ్యవస్థాపక సభ్యులు తీవ్రంగా ఖండించారు.. తెలంగాణ ఉద్యమ కాలంలో ఉద్యమకారులపై తుపాకీ గురిపెట్టిన చరిత్ర ఉన్న రేవంత్ రెడ్డి, నేడు ముఖ్యమంత్రిగా మారిన తర్వాత కూడా ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే నిజాలను నిష్పక్షపాతంగా ప్రజలకు తెలియజేస్తున్న మీడియాపై దౌర్జన్య ధోరణి ప్రదర్శిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎన్టీవీ కార్యాలయంపై పోలీసులు సెర్చ్ వారెంట్ లేకుండా దౌర్జన్యంగా ప్రవేశించి, పండుగ వేళ జర్నలిస్టులను బెదిరించడం తీవ్రంగా ఖండనీయమన్నారు.. తీవ్రవాదులను అరెస్టు చేసే విధంగా అర్ధరాత్రి జర్నలిస్టుల తలుపులు బద్దలు కొట్టి అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా పేర్కొన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రుల అరాచకాలు, కాంట్రాక్టర్ల అవకతవకలను వెలుగులోకి తీసుకొచ్చిన ఎన్టీవీ రిపోర్టర్లపై కక్షపూరితంగా ఈ చర్యలకు పాల్పడటం దారుణమని మండిపడ్డారు..అరెస్టు చేసిన దొంత రమేష్ ఇన్‌పుట్ ఎడిటర్ చారి గాంధీభవన్ రిపోర్టర్,సుధీర్ సెక్రెటేరియట్ రిపోర్టర్ లను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని జేకే కేయు జేఏసీ సభ్యులు డిమాండ్ చేశారు..

# సంక్రాంతి ఉత్సాహంగా ఉత్సవాలు

**జగిత్యాల టౌన్,జనవరి 14,ప్రజాజ్యోతి**



హిందూ సంప్రదాయంలో ప్రతి ఆచారం, ప్రతి పండుగ వెనుక భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాలు దాగి ఉన్నాయి. సంక్రాంతి అంటే కేవలం పిండివంటలు చేసుకోవడం, దేవాలయాలకు వెళ్లి దర్శనం చేసుకోవడం మాత్రమే కాదు. మన పెద్దలు అనుసరించిన సంప్రదాయాల వెనుక ఉన్న శాస్త్రీయతను, తాత్వికతను తెలుసుకుని ఆచరించడమే నిజమైన పండుగ ఆత్మ అని పండితులు పేర్కొంటున్నారు.సంక్రాంతి పర్వదినం మనకు జీవన విధానంలో క్రమశిక్షణ, శారీరక చురుకుదనం, మానసిక ప్రశాంతతను అలవాటు చేసే పండుగ. ముఖ్యంగా మకర సంక్రాంతికి ముందురోజు నుంచి ఇంటి ముందు లోగిళ్లలో వేసే ముగ్గులు ఓర్పును నేర్పే గొప్ప కళగా భావించబడుతున్నాయి. పెద్ద రథం ముగ్గో, నక్షత్రం ముగ్గో, సర్పవాకిళ్ల ముగ్గో వేసేందుకు గంటసేపు పట్టే శ్రమ, ట్రెడ్‌మిల్‌పై వ్యాయామం చేసినంత కష్టం ఇస్తుందని నిపుణులు చెబుతున్నారు. ముగ్గు వేయడం అంటే వందలాది చుక్కలు పెట్టి, వాటిని లైన్లతో కలిపి ఒక అందమైన ఆకారాన్ని రూపొందించడం. ఆ ప్రక్రియలో ఎన్నిసార్లు వంగాలి, లేవాలి, కదలాలి అన్నది లెక్కకు అందదు. జారిపోయే కొంగును సరిచేసుకుంటూ, ముందుకు పడే జడను వెనక్కి వేసుకుంటూ, ముగ్గుపై ఏకాగ్రతతో పని చేయడం శరీరానికి వ్యాయామాన్ని, మనసుకు ధ్యానాన్ని అందిస్తుంది. అందుకే ముగ్గు కేవలం ఇంటి అలంకరణ మాత్రమే కాదు, అది ఒక మానసిక ఉల్లాసం, శరీర మనస్సులకు ఓర్పును నేర్పే పజిల్‌లాంటిదని పెద్దలు చెబుతుంటారు. ఈ ముగ్గులు మనకు జీవితాన్ని క్రమపద్ధతిలో నిర్మించుకోవాలనే తాత్విక దృక్పథాన్ని తెలియజేస్తాయి. సంక్రాంతి సంబరాల్లో మరో ముఖ్యమైన అంశం భోగిమంటలు. భోగి మంటలు చలికాలంలో ఉష్ణాన్ని అందించడమే కాకుండా, పాతదాన్ని విడిచిపెట్టి కొత్తదాన్ని స్వీకరించే సంకేతంగా నిలుస్తాయి. పాత వస్తువులను అగ్నికి ఆహుతి చేయడం ద్వారా పాత ఆలోచనలు, నిరాశ, అలసత్వం, ప్రతికూల భావాలను కూడా విడిచిపెట్టాలనే సందేశాన్ని భోగి మంటలు ఇస్తాయి. ఇది ఒక రకమైన మానసిక శుద్ధి ప్రక్రియగా భావించవచ్చని సాంస్కృతిక విశ్లేషకులు అంటున్నారు. భోగి మంటల చుట్టూ కుటుంబ సభ్యులు, పొరుగువారు చేరి మాట్లాడుకోవడం, ఆనందాన్ని పంచుకోవడం సామూహికతను, ఐక్యతను పెంపొందిస్తుంది. ప్రకృతితో మన అనుబంధాన్ని గుర్తు చేస్తూ, కొత్త ఆశలు, కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరినీ ప్రేరేపిస్తుంది. ఈ విధంగా సంక్రాంతి పండుగ మనకు సంప్రదాయం, శాస్త్రీయత, ఆధ్యాత్మికత అన్నింటినీ సమన్వయం చేస్తూ జీవనానికి కొత్త ఉత్సాహాన్ని అందించే మహత్తర పర్వదినంగా నిలుస్తోంది.



# కల్లెడ గ్రామశీలో ముగ్గుల పోటీలు



**జగిత్యాల రూరల్, జనవరి14,ప్రజాజ్యోతి**
జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామశీలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీల ను గ్రామ సర్పంచ్ గంగోత్రి పరశురామ్ గౌడ్ నిర్వహించారు,ఈ పోటీలలో మొత్తం 22 టీమ్ లు పాల్గొనగా మొత్తం 44 మంది పాల్గొన్నారు,ఇందులో మొదటి బహుమతి గోళ్ళ ఆరధ్య అండ్ టీం, రెండవ బహుమతి సంగ అభిలాష ,శ్రీజ అండ్ టీం, మూడవ బహుమతి కారుణ్య అండ్ టీం లు బహుమతులు గెల్చుకోగా, పోటీలో పాల్గొన్న అందరికి బహుమతులు అందచేశారు, ఇట్టి కార్యక్రమం కు ఇండస్ఇండ్ బ్యాంక్ అండ్ జగిత్యాల వారు సహకారం అందించారు ,ఇట్టి కార్యక్రమం లో ఉపసర్పంచ్,వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ,రాజు,స్రా టీం , అంగన్వాడీ కార్యకర్తలు,యువతి, యువకులు పాల్గొన్నారు..